కర్నూలు

• కర్నూలు • పాణ్యం

వినతిపత్రం పరిశీలిస్తున్న కమిషనర్ రవీంద్రబాబు

వినతులపై ప్రత్యేక దృష్టి

కర్నూలు నగరపాలకసంస్థ, సూన్:బుధ్: నగర వాసులు ఇచ్చే వినతులను సత్వరం పరిశీలించి పరిష్కరించాలని నగరపాలక కమిషనర్ రవీంద్రబాబు ఆయా విభాగ అధికారులను ఆదేశించారు. నగరపాలక కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. మొత్తం 16 వినతులను స్వీకరించారు. బుధవారపేట శివాలయం పక్కపిఠిలో కల్వర్టు నిర్మించి రహదారిని వేయాలని కేపీపీఎస్ నాయకులు కోరారు. పలువురు పలు సమస్యలపై విన్నవించారు.

ఎండుమిర్చి క్వింటా గరిష్ట ధర రూ.15,289

కర్నూలు సచివాలయం, సూన్:బుధ్: కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు సోమవారం వివిధ పంట ఉత్పత్తులు వచ్చాయి. 1,446 క్వింటాళ్ల ఉల్లి దిగుబడులు రాగా క్వింటా కనిష్ట ధర రూ.515, మధ్యస్థ ధర రూ.3,814, గరిష్ట ధర రూ.5,129 పలికింది. వేరుశనగగుళ్లను క్వింటా గరిష్ట ధర రూ.6,899, ఆముదాలు రూ.5,622, మొక్కజొన్న రూ.2,219, కందులు రూ.9,596, శనగలు రూ.6,429, ఎండు మిర్చి రూ.15,289కు వ్యాపారులు కొనుగోలు చేశారు.

మీకున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కర్నూలు : 800685 52632
కర్నూలు గ్రామీణ : 89001 05408
కర్నూలు : 63004 66875

కర్నూలు నగరపాలకసంస్థ : సమస్య: విద్యారత్న వైల్స్ వంతెన కింద రహదారిలో మురుగునీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. - **స్థానికులు**

సమస్య: రాజీవ్‌నగర్‌లోని విద్యుత్తు స్తంభం జీఎస్‌ టీకిన వీధి దీపం వెలగడం లేదు. - **స్థానికులు**

సమాధానం: సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తాం. - **నగరపాలక సంస్థ అధికారులు**

దివ్యమైన విజయం

◆ ఆటంకాలను అధిగమించిన స్ఫూర్తిప్రదాతలు
◆ నేడు వికలాంగుల దినోత్సవం

వారందరూ దివ్యాంగులు.. అయినా ఏమాత్రం బాధపడలేదు. కష్టమే చదువుకున్నారు. తమకు ఇష్టమైన అంశాలపై దృష్టి సారించారు. కొందరు ఉద్యోగులుగా.. మరికొందరు క్రీడాకారులుగా.. ఇంకొందరు వ్యాపారులుగా రాణించి లక్ష్యాన్ని నెరవేర్చుకున్నారు. ఎందరికో స్ఫూర్తిదాతలుగా నిలిచారు. నేడు వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని 'సూన్:బుధ్' అందిస్తున్న ప్రత్యేక కథనం.

చదువుకు అడ్డురాని వైకల్యం

వెంకటనారాయణ

కర్నూలు సచివాలయం, సూన్:బుధ్ : ఆత్మకూరు పట్టణానికి చెందిన బి.వెంకట నారాయణకు రెండేళ్ల వయస్సులోనే పోలియో కారణంగా రెండు కాళ్లు పనిచేయడం మానేశాయి. అయినప్పటికీ ఆతని తల్లిదండ్రులు తిరుపతమ్మ, స్వామి తమ కుమారుడిని బాగా చదివించాలన్న లక్ష్యంతో నిత్యం పాఠశాలలో వదిలి పెట్టడం.. అనంతరం తీసుకురావడం చేసే వారు.. ఆ తర్వాత తండ్రి చనిపోవడంతో తల్లి బయటికి రాలేని పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో దివ్యాంగులకు ప్రభుత్వం అందించిన మూడు చక్రాల సైకిల్‌పై వెంకట నారాయణ సొంతంగా పాఠశాల, కళాశాలకు వెళ్లేవారు. ఆ తర్వాత పట్టుదలతో చదివి డిగ్రీ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ఆతనికి బీఈడీ సీటు వచ్చింది. ఆ సమయంలోనే రిజర్వేషన్ కోటాలో డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో జూనియర్ సహాయకుడిగా 2007లో ఉద్యోగం పొందారు. 2009లో అప్పటి ప్రభుత్వం తెలుగులో నోట్‌పైల్ తయారు చేయడంలో నిర్వహించిన పోటీలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపి ఉచితంగా బాపట్ల సంఘం అధ్యక్షుడు ఏబీకే ప్రసాద్ చేతులమీదుగా పురస్కారం అందుకున్నారు. ఉత్తమ ప్రతిభ చూపి గణితంలో అప్పటి కలెక్టర్ సృజన చేతులమీదుగా సీనియర్ సహాయకుడిగా అవార్డు అందుకున్నారు.

ఫెన్సింగ్‌లో రాణిస్తూ..

సాధించిన పతకంతో వెంకటేశ్వరుడు

కర్నూలు క్రీడలు, సూన్:బుధ్ : డోన్ మండలం చిన్నమల్కాపురం గ్రామానికి చెందిన చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ ఔరంగాబాద్‌లోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో అంతర్జాతీయ పారా క్రీడల్లో భాగంగా ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొనేందుకు ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు. ఇతనికి నాలుగేళ్ల వయస్సులోనే పోలియో కారణంగా రెండు కాళ్లు చచ్చుబడ్డాయి. ఇతని తల్లిదండ్రులు వెంకటేశ్వరమ్మ, రామమద్దిరెడ్డి. తండ్రి చిన్నవయసులో మృగీ వచ్చి కొనసాగించడం ఇబ్బంది మారింది. ఆమ్మతోపాటు ఆన్న వెంకటేశ్వర్లు ప్రోత్సాహంతో 2016లో మిద్ద పూర్తి చేశారు. తమ్ముడు వి.రాఘవరాయుడ్ నిత్యం వెంకటేశ్వర్లును ఫెన్సింగ్ రంగంలో ప్రోత్సహించారు. ఆరా 2017లో చెన్నైలో జరిగిన వీల్‌చైర్ ఫెన్సింగ్ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని కాంస్య పతకం అందుకున్నారు. 2020లో హరియాణాలో జరిగిన పోటీలకు ఏపీ తరపున ప్రాతినిధ్యం వహించారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో కాంస్య పతకం అందుకుని జాతీయస్థాయిలో ఉత్తమ క్రీడాకారుడిగా ఎంపికయ్యారు. ఇటీవల ఉజ్బెకిస్థాన్‌లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని కాంస్య పతకం సాధించారు. ఈనెల 3 నుంచి 10 వరకు థాయ్‌లాండ్‌లో జరిగే ఆసియా పారా ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొనేందుకు ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు. ఇతనికి నాలుగేళ్ల వయస్సులోనే పోలియో కారణంగా రెండు కాళ్లు చచ్చుబడ్డాయి. ఇతని తల్లిదండ్రులు వెంకటేశ్వరమ్మ, రామమద్దిరెడ్డి. తండ్రి చనిపోవడంతో మృగీ వచ్చి కొనసాగించడం ఇబ్బంది మారింది. ఆమ్మతోపాటు ఆన్న వెంకటేశ్వర్లు ప్రోత్సాహంతో 2016లో మిద్ద పూర్తి చేశారు. తమ్ముడు వి.రాఘవరాయుడ్ నిత్యం వెంకటేశ్వర్లును ఫెన్సింగ్ రంగంలో ప్రోత్సహించారు. ఆరా 2017లో చెన్నైలో జరిగిన వీల్‌చైర్ ఫెన్సింగ్ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని కాంస్య పతకం అందుకున్నారు. 2020లో హరియాణాలో జరిగిన పోటీలకు ఏపీ తరపున ప్రాతినిధ్యం వహించారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో కాంస్య పతకం అందుకుని జాతీయస్థాయిలో ఉత్తమ క్రీడాకారుడిగా ఎంపికయ్యారు. ఇటీవల ఉజ్బెకిస్థాన్‌లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని కాంస్య పతకం సాధించారు. ఈనెల 3 నుంచి 10 వరకు థాయ్‌లాండ్‌లో జరిగే ఆసియా పారా ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొనేందుకు ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు.

ఆరుగురికి ఉపాధి చూపి..

దుకాణంలో సయ్యద్ రఫీ

కర్నూలుకు చెందిన సయ్యద్ రఫీ ఎస్‌ఏపీ క్యాంపు సమీపంలో చికెన్ దుకాణంలో దినసరి కూలీగా పనిచేసే వారు. అతను పని తరగతి వరకు చదివారు. పోలియో కారణంగా రెండు కాళ్లు పనిచేయని పరిస్థితి. సొంతంగా పనులు చేసుకోలేక ఇబ్బందులు పడేవారు. పెళ్లి వడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. ఈ క్రమంలో ఎలాగైనా సొంతంగా రాణించాలని నిర్ణయించుకున్నారు. 2016లో జిల్లా విపలాంగుల సంక్షేమ నుంచి రూ.లక్ష రుణం తీసుకొని చికెన్ వ్యాపారం కొనసాగించారు. కష్ట పడి పనిచేయడం ద్వారా ఆర్థిక సమస్యలు అధిగమించారు. ప్రస్తుతం ప్రతి నెలా వ్యాపారంలో రాణిస్తున్నారు. మరో ఆరుగురికి ఉపాధి చూపుతున్నారు.

– సూన్:బుధ్, కర్నూలు దివ్యాంగులు

అర్థికంగా నిలదొక్కుకుని..

మియా సాహెబ్

కర్నూలు బీక్ సెక్షన్ కాలనీకి చెందిన మియా సాహెబ్ దివ్యాంగుడు. ఇతను బడి తరగతి వరకు చదివారు. భార్య బీనం, పిల్లలు ఉన్నారు. జీవనోపాధి కోసం జిల్లా వికలాంగుల సంక్షేమ నుంచి రూ.5 వేల ఆర్థిక పాయం అందుకున్నారు. మరోవైపు 2008లో ప్రభుత్వం నుంచి రూ.50 వేల వరకు రుణం పొందారు. ఆ రుణంతో బావిలు, బెల్ట్‌లు, పర్సులు, కళ్లజోడు, ఇతర పరికరాలు తెచ్చి వ్యాపారం చేయడం ప్రారంభించారు. అమ్మకాలు బాగా సాగడంతో ఆర్థికంగా నిలదొక్కుకోవడం ప్రారంభించారు. వికలాంగుల పొదుపు గ్రూపు సాయంతో రాణిస్తున్నారు. పిల్లలకు పెళ్లిళ్లు చేశారు. ప్రభుత్వం చేయూతతో బటుబాటిని ఆసరాగా ఉన్నట్లు సయ్యద్‌మియా చెప్పారు. – సూన్:బుధ్, కర్నూలు దివ్యాంగులు

చరవాణి అపహరణ

కర్నూలు సచివాలయం, సూన్:బుధ్: కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లోని కూరగాయల మార్కెట్‌లో ఓ వీళ్లో చరవాణిని దొంగలు అపహరించారు. సదరు వీళ్లో కాయగూరలు కొనుగోలు చేసేందుకు సోమవారం వచ్చారు. కూరగాయలు కొనుగోలు చేస్తుండగా ఓ దొంగ వీళ్లో జేబులో నుంచి రూ.30 వేల విలువైన చరవాణిని దొంగిలించాడు.

డ్రోన్ కంటికి చిక్కిన మందుబాబులు

కర్నూలు నేరవిభాగం, సూన్:బుధ్ : కర్నూలులో బహిరంగంగా మద్యం తాగుతూ మరో 18 మంది డ్రోన్ కెమెరాల కంటికి చిక్కారు. కర్నూలు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సీఐ మున్నురుద్దీన్, ట్రాఫిక్ ఎస్ఐ వన్‌కుమార్‌లతో కలిసి నగరంలో సమస్యాత్మక కాలనీలైన బీక్ సెక్షన్ కాలనీ, శరీన్‌నగర్, ముజఫర్‌నగర్ కాలనీల్లో సోమవారం డ్రోన్‌ను మంచి పరిశీలించగా.. ఆయా కాలనీల్లో ప్రవేశాల్లో పలువురు బహిరంగంగా మద్యం తాగుతున్నట్లు గుర్తించారు. సీసలు తమ సిబ్బందితో కలిసి ఆయా ప్రదేశాలకు వెళ్లి మందుబాబులను అరెస్టు చేసి స్థానిక కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.

బెల్లం వ్యాపారిపై కేసు నమోదు

కర్నూలు నేరవిభాగం, సూన్:బుధ్ : కర్నూలు పాతబస్తీకి చెందిన బెల్లం వ్యాపారి రాజశేఖర్‌రెడ్డిపాటు వెల్లరి మండలం పులగుమ్మికి చెందిన ఇద్దరు మైనర్లపై కర్నూలు మూడో పట్టణ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. ఇద్దరు మైనర్లు దిన్నెపై వాహనంపై 20 లీటర్ల పాలు, 40 కిలోల బెల్లంతో వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వీరిని విచారించగా పాతబస్తీలో రాజశేఖర్ వద్ద బెల్లం కొనుగోలు చేసినట్లు చెప్పారు. వెంటనే పోలీసులు సదరు దుకాణంపై దాడి చేసి 1,620 కిలోల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆన్‌లైన్‌లోనే వాహన సేవలు

కర్నూలు బి.క్యాంపు, సూన్:బుధ్: వాహనదారులకు మెరుగైన సేవలు అందించేందుకుగాను ఈ ప్రగతి/ఓటీఎస్‌ఎం ద్వారా అందిస్తున్న ఆన్‌లైన్ సేవలను సోమవారం నుంచి ఆపేసినట్లు కర్నూలు రవాణ శాఖ కమిషనర్ ఎస్.శాంతకుమారి సోమవారం తెలిపారు. తదుపరి సేవలన్నీ https://vahan.parivahan.gov.in//లో మాత్రమే జరుగుతాయని చెప్పారు. ఈ వెబ్‌సైట్ నుంచే వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన సేవల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

సంతృప్తి చెందేలా పరిష్కరించాలి

కర్నూలు సచివాలయం, సూన్:బుధ్: అర్జీదారుడు సంతృప్తి చెందేలా వినతులను పరిష్కరించాలని వీక్ గ్రీవెన్స్ అధికారి చిన్నారావు అన్నారు. విజయవాడలోని సీఎంతో కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ ఆడిట్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.

మంత్రి నారా లోకేశ్‌తో భేటీ

మంత్రి నారా లోకేశ్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న కేతు జగదీష్ కుమార్

కర్నూలు సచివాలయం, సూన్:బుధ్: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కర్నూలు జిల్లా తెదేపా లీగల్ సెల్ అధ్యక్షుడు కేతు జగదీష్ కుమార్ సోమవారం అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. కర్నూలుకు హైకోర్టు బెంచ్ ఇచ్చిలా తీర్మానించడంతో ఆయన లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ద్రోన్ కంటికి చిక్కిన మందుబాబులు

కర్నూలు నేరవిభాగం, సూన్:బుధ్ : కర్నూలులో బహిరంగంగా మద్యం తాగుతూ మరో 18 మంది డ్రోన్ కెమెరాల కంటికి చిక్కారు. కర్నూలు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సీఐ మున్నురుద్దీన్, ట్రాఫిక్ ఎస్ఐ వన్‌కుమార్‌లతో కలిసి నగరంలో సమస్యాత్మక కాలనీలైన బీక్ సెక్షన్ కాలనీ, శరీన్‌నగర్, ముజఫర్‌నగర్ కాలనీల్లో సోమవారం డ్రోన్‌ను మంచి పరిశీలించగా.. ఆయా కాలనీల్లో ప్రవేశాల్లో పలువురు బహిరంగంగా మద్యం తాగుతున్నట్లు గుర్తించారు. సీసలు తమ సిబ్బందితో కలిసి ఆయా ప్రదేశాలకు వెళ్లి మందుబాబులను అరెస్టు చేసి స్థానిక కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.

బెల్లం వ్యాపారిపై కేసు నమోదు

కర్నూలు నేరవిభాగం, సూన్:బుధ్ : కర్నూలు పాతబస్తీకి చెందిన బెల్లం వ్యాపారి రాజశేఖర్‌రెడ్డిపాటు వెల్లరి మండలం పులగుమ్మికి చెందిన ఇద్దరు మైనర్లపై కర్నూలు మూడో పట్టణ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. ఇద్దరు మైనర్లు దిన్నెపై వాహనంపై 20 లీటర్ల పాలు, 40 కిలోల బెల్లంతో వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వీరిని విచారించగా పాతబస్తీలో రాజశేఖర్ వద్ద బెల్లం కొనుగోలు చేసినట్లు చెప్పారు. వెంటనే పోలీసులు సదరు దుకాణంపై దాడి చేసి 1,620 కిలోల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

ఓర్వకల్లు, సూన్:బుధ్: మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని శిక్షణ కలెక్టర్ చల్లా కల్యాణి అన్నారు. ఆమె సోమవారం ఓర్వకల్లు తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలు అందించిన వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వినతులకు సత్వర పరిష్కారం చూపాలని తహసీల్దారు విద్యాసాగర్‌కు సూచించారు.



వినతులు స్వీకరిస్తున్న శిక్షణ కలెక్టర్ చల్లా కల్యాణి

పథకాల అమలులో విఫలం

కల్వకుర్తి గ్రామీణ, సూన్:బుధ్: పెట్టుబడిదారులకు కేంద్రం పూర్తిగా తలొంచిందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎం.ఎ.గఫూర్ అన్నారు.

మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎం.ఎ.గఫూర్

సీపీఎం న్యూ సిటీ కమిటీ మూడో మహాసభల సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన కుదుటి సమీపంలో సోమవారం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు బడా కార్పొరేట్లకు మద్దతుగా నిలిచి ప్రజలపై భారాలు మోపుతున్నాయని దుజ్జుబాటు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సూపర్ 6 పథకాల అమలులో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని దుజ్జుబాటు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి గోవిందప్ప, రాష్ట్ర కమిటీ సభ్యురాలు పీ.నిర్మల, నగర కార్యదర్శి రాముడు, నాయకులు మీసిన రాదాకృష్ణ, ఆయుబ, అబివేలు, సీపీఎం సాయిబాబా, సుధాకరప్ప తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

దిన్నెదేవరపాడు (కర్నూలు గ్రామీణ), సూన్:బుధ్: కర్నూలు మండల పరిధి దిన్నెదేవరపాడు గ్రామంలోని డా.బీఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగిన అంతర పాఠశాలల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని ఖోఖోలో విజేతలుగా, లాంగ్‌జంపింగ్‌లో రెండో స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ మహేనంది వెల్లడించారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థులను అభినందించారు.

విధుల్లో కొనసాగించాలని ఆందోళన

కర్నూలు క్రీడలు : వాలంటీరు వ్యవస్థను కొనసాగించాలంటూ వాలంటీర్లు.. ఏపీ గ్రామ, వార్డు వాలంటీర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. సంఘం నేతలు, సీపీటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాదాకృష్ణ, ఆంజినాబు మాట్లాడారు.

'ఎస్సీ వర్గీకరణ తథ్యం'

కర్నూలు బి.క్యాంపు, సూన్:బుధ్: దేశంలో ఎస్సీ వర్గీకరణ జరగడం తథ్యమని ఎమ్మార్పీఎస్ నేత నాగరాజు అన్నారు. కర్నూలులో ఈనెలలో జరిగే ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభ విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం సి.క్యాంపు సెంటరులోని ట్రైబర్ల్ ఆఫీసియేషన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పాములకుమార్ మాదిగ అధ్యక్షత వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు దుర్గప్రోగ సురేమేమాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేయడంతో ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు సానుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

లీకేజీలు.. తాగునీటికి అవస్థలు

★ కాలం చెల్లిన పైపులతో తప్పని కష్టాలు

కర్నూలు వృషభాపురం, సూన్:బుధ్: నగరంలోని పలు ప్రాంతాల్లో పైపులైన్లు దెబ్బతినడంతో తాగునీరంతా వృథాగా పోతోంది.

రహదారిపై వృథాగా పోతున్న నీరు

పలుచోట్ల కొన్ని ప్రాంతాలకు తాగునీరు సరిగా అందక ఇబ్బందులు పడుతున్నారు. చాలా ప్రాంతాల్లో దశాబ్దాల కింద వేసిన పైపులైన్లు ఉన్నాయి. పలిచోటా అవి తరచూ దెబ్బతింటున్నాయి. ముఖ్యంగా ప్రధాన రహదారులపై నిత్యం పైపులు దెబ్బతింటుండటంతో నీరంతా వృథాగా పోతోంది.

రహదారులు ధ్వంసం

కొత్త ఇన్లెంటు సమీపంలోని పాత తుంగభద్ర పుష్కర పైపులైను పగిలిపోవడంతో ఆ ప్రాంతమంతా నీటమునిగింది. ఈ విషయమై ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఈ ప్రాంతంలో రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ మార్గంలో ప్రతిరోజూ వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి.

ఎట్టకేలకు మరమ్మతులు..

కొన్ని రోజులుగా తుంగభద్ర పుష్కర పైపులైను లీకేజీ అవుతున్నా ప్రాంతంలో నగరపాలక అధికారులు వాటర్ వర్క్స్ విభాగంతో సోమవారం మరమ్మతుల పనులు చేపట్టారు. పైపులైను లీకేజీ నివారణ.. పైపులు మార్చేందుకుగాను పాకైయిర్‌తో పెద్దఎత్తున గుంత తవ్వారు. పలిచాగా రాకపోకలకు అంతరాయం కలిగింది. సాయంత్రానికి పనులు పూర్తి చేయడంతో రాకపోకలకు కొంత ఉపశమనం కలిగింది.

కాలువలు నిర్మించాలని ఆందోళన

కర్నూలు నగరపాలకసంస్థ, సూన్:బుధ్: నగరంలోని శాంతినగర్ కాలనీలో కాలువల నిర్మాణం కోసం 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరై రెండేళ్ల గడుస్తోందని.. వెంటనే కాలువలు నిర్మించాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు కోరారు. నగరపాలక కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. నాయకులు ఇ.ఫుల్లారెడ్డి, మల్లికార్జున, జైతున్ తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం టీకాలు వేయాలి

కర్నూలు సచివాలయం, సూన్:బుధ్ : పీహెచ్‌సీ పరిధిలో గర్భిణులు, చిన్నారులకు వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు వేసేలా ప్రజాపతినిధులు రూపొందించాలని డీఎంహెచ్‌ఓ డా.భాస్కర్ అన్నారు. కర్నూలు వైద్య కళాశాలలోని ఓల్డ్ లెక్చరర్ గ్యాలరీలో వ్యాధి నిరోధక టీకాలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సర్వే లెన్స్ వైద్యాధికారి వరుణ్‌ధర్మపలు అంశాలపై అవగాహన కల్పించారు.

మెరుగైన వైద్య సేవలందించండి

ఆత్మకూరు విభాగాన్ని తనిఖీ చేస్తున్న వర్చువల్‌కలెక్టరు డా.వెంకటేశ్వర్లు

కర్నూలు సచివాలయం, సూన్:బుధ్ : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్య శాలలోని అత్యవసర విభాగంలో సోమవారం రాత్రి 10 గంటల తర్వాత ఆసుపత్రి పర్యవేక్షకుడు డా.వెంకటేశ్వర్లు తనిఖీలు నిర్వహించారు. ఆ విభాగంలో వివిధ నిర్వర్తిస్తున్న వైద్యుల గురించి ఆరా తీశారు. తనిఖీ సమయంలో డిప్యూటీ ఆసుపెండ్ సర్జన్ లేకపోవడంతో వెంటనే పిలిపించి విధులు నిర్వర్తించేలా చూడాలని సీఎంవోను ఆదేశించారు. అత్యవసర విభాగానికి వచ్చేవారికి మెరుగైన వైద్యసేవలు అందించేలా చూడాలని సీఎంలో, సిబ్బందికి సూచించారు. న్యూరోసర్జన్స్‌తో బ్లాక్ బిజారంలో రోగుల సహకరుకులు ఉండకుండా సాలమ్మ సత్తానికి పంపేలా చూడాలని రక్షణ సిబ్బందిని ఆదేశించారు.

ఎస్సీ జాబితాలో చేర్చాలి

కర్నూలు బి.క్యాంపు, సూన్:బుధ్: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఏపీ రజక ఐక్య సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు ఆన్నారు. ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరుతూ దీసీ భవనంలో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. కొన్ని గ్రామాల్లో రజకులను గ్రామ బహిష్కరణ చేస్తూ అంటరానివారిగా చూస్తున్నారని వాపోయారు. రాజకీయ, విద్య, ఆన్ని రంగాల్లో రజకులు వెనుకబడ్డారని చెప్పారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని.. లేదంటే ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ సాయిబుమార్, భారతి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంపై అవగాహన

కర్నూలు గ్రామీణ, సూన్:బుధ్: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగర శివారులోని డా.కేపీ సుబ్బారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో సోమవారం విద్యార్థులకు 'రక్తదానం, వాటి వరస రక్షణ' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ సమన్వయకర్త బీవీ ఎస్ కుమార్, జిల్లా శాఖ ఫ్రైవ్లన్ డా.కేజీ గోవిందరెడ్డి మాట్లాడుతూ యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. కళాశాల ఫ్రైవ్లన్ డా.కేపీ సుబ్బారెడ్డి, రెడ్‌క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

T.సుశీలమ్మ W/o. T.వరసింహులు, H.No.25/450-1A-430, నందమూరి నగర్, నంద్యాల అనే పేరు గల మ్యక్తికి సంబంధించిన, కల్లూరు సర్వే నెంబర్ 151, ప్లాట్ నెం.121/A, 121/B, డాక్యుమెంట్ నెం.8637/1994 అనే డాక్యుమెంట్ ఆదోని తిమ్మారెడ్డి బస్టాండ్ నుండి రాయచూరికు వెళ్ల దారిలో ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. ఆదోని ఒకటవ నెంబర్ పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేయడమైనది. కావున ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు. తగిన పాతితోషికం ఇవ్వబడును.

సంప్రం: బి.ప్రవీణ్, కర్నూలు
సెల్: 90006 46673.

బాటలు.. నాణ్యతకు బీటలు

■ నిర్మించిన కొన్నేళ్లకే దెబ్బతిన్న వైనం
■ రాకపోకలకు తప్పని అవస్థలు

కర్నూలు సచివాలయం, సూన్:బుధ్ : కర్నూలు నగర పరిధిలో సీసీ రహదారులు అధ్వానంగా ఉన్నాయి. నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలివ్వడంతో చాలా ప్రాంతాల్లో దెబ్బతిన్నాయి. రూ.లక్షలు వెచ్చించి వీటిని నిర్మించగా నగరపాలక సంస్థ అధికారుల నిర్వహ్యంతో రూపు కోల్పోతున్నాయి. కనీసం వీటికి మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. నిధులిలువ పూవ చిలిపోవడంతో రాకపోకలకు తీవ్ర ఆంతరాయం కలుగుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఆక్రమలు బయటపడుతున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో రహదారులు మరింత ఇరుకుగా మారుతున్నాయి. ఆక్రమణలు తొలగించి రహదారులను విస్తరించాలని ప్రజలు కోరుతున్నారు. కర్నూలు నగరంలోని పలు ప్రాంతాల్లో రహదారులు దారుణంగా తయారయ్యాయి. ఆయా ప్రాంతాల్లో ప్రయాణం నరకప్రాయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పైపై పనులు చేసి..

ఈ చిత్రం వీళర్ సెక్షన్ కాలనీలోనిది. రహదారి మొత్తం వీటిలా వాలింది. ఆదుగుమునా వీటిలకు ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆక్రమాలు బయటపడకుండా ఉండేందుకు తారు పూశారు. అయినా ప్రయోజనం లేకపోయింది. అడుగుకో గుంతతో ప్రయాణం నరకప్రాయంగా మారిందని స్థానికులు రామానాయుడు, ఆటో డ్రైవర్ రహీమ్ తదితరులు వాపోయారు.

పేదల కాలనీపై చిన్నచూపు

బళ్లారి రోడ్డు కేఇమామ్ వెళ్లే రహదారి నుంచి రేణుకా ఎల్లమ్మ దేవాలయం మీదుగా ఇందిరానగర్ వీసీ కాలనీకి వెళ్లే రహదారి దెబ్బ